
## సిద్దిపేట జిల్లా పరిషత్‌పై కాంగ్రెస్ జెండా ఎగరాలి



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 05 అక్టోబరు, 2025 | పేజీలు : 06


## ముగిసిన నవరాత్రి ఉత్సవాలు...

# ఘనంగా నిమజ్జనోత్సవం



### ఆకర్షణగా నిలిచిన పేరిణి నృత్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. పది రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలతో విశేష పూజలు, కుంకుమార్చనలు, యజ్ఞ హోమాలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారిని కొలిచారు. పది రోజుల అనంతరం దసరా తరువాత శనివారం దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన రథాలలో ఆయా గ్రామాలలో శోభాయాత్ర నిర్వహించి దుర్గామాత నిర్వహాక కమిటీలు నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, మంగళ్పాహాడ్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాలలో శనివారం దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. డీజె పాటలతో యువకులు, యువతులు, చిన్నారులు, మహిళలు నృత్యాలు చేస్తూ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా ఉండగా ధనిత్ డాన్స్ అకాడమీ నిర్వహకులు, పేరిణి సతీష్ ఆధ్వర్యంలో నృత్య కళాకారులు జాన్కంపేట్ గ్రామానికి చెందిన నీలయశశ్రీ లక్ష్మి వైష్ణవి, లక్ష్మి , హర్షిత ల పేరిణి నాట్య ప్రదర్శన భక్తులను, గ్రామస్తులను ఎంతగానో ఆకర్షించింది. యువతులు నిర్వహించిన పేరిణి నృత్యం నిమజ్జనోత్సవంలో ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. ఈ సందర్భంగా నృత్య కళాకారులను వందేమాతరం యూత్ సభ్యులు అభినందించి వారిని సన్మానించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ప్రారంభమైన దుర్గామాత శోభాయాత్ర అర్ధరాత్రి వరకు కొనసాగింది. అనంతరం జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో అమ్మ వారిని నిమజ్జనం చేశారు.

**నిమజ్జనోత్సవంలో అపశృతి...**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో కొనసాగుతున్న నిమజ్జనోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. గ్రామంలోని గాంధీ చౌరస్తాలో టపాకాయలు పేలుస్తుండగా నిప్పు రవ్వలు జనరేటర్‌పై పడి మంటలు లేచాయి. యువకులు అప్రమత్తమై నీళ్లు చల్లి మంటలను ఆర్పివేశారు.



# ఉత్పత్తితో పాటు భద్రత ముఖ్యం



**ప్రజాపక్షం/మందమర్రి:** సింగరేణి సంస్థ కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఉత్పత్తి సాధనలో కార్మికులు భద్రత నియమాలు పాటించాలని ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. శనివారం కెకె ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను మందమర్రి ఏరియా జిఎం. ఎన్. రాధాకృష్ణ సత్కారం చేశారు. డిపార్టుమెంటల్ యంత్రాలతో ఓబి (ఓవర్ బర్డెన్), బొగ్గు ఉత్పత్తి పనులను సమర్ధవంతంగా నిర్వహించిన ఉద్యోగుల కృషిని గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుతోపాటు భద్రతకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యోగుల నిబద్ధత వల్లే లక్ష్యాలను సాధించగలుగుతున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, సమిష్టి కృషితో సింగరేణిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఉత్పత్తి, మెయింటెనెన్స్ విభాగాల సిబ్బందిని ఈ కార్యక్రమంలో గౌరవించారు. తమ కృషికి గుర్తింపు లభించడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, రమేష్, ఎఐటియుసి పిట్ సెక్రటరీ ఎం. కుమారస్వామి, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు బి.శివధర్‌రెడ్డిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సీయు లో డీజీపీ శివధర్‌రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు సీనియర్ కావడంతో స్నేహపూర్వకంగా కలిసి తాము చదువుకున్న రోజుల్లో నాటి సంగతులను గురించి సరదాగా ముచ్చటించి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.



# కష్టపడి పని చేద్దాం... విజయాన్ని సాధిద్దాం..

**ప్రజాపక్షం/హుజురాబాద్:** రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి విజయాన్ని సాధించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్‌లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ రైతును రాజుగా చేయాలని తపనతో రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడుకున్నాడని అన్నారు. కేసిఆర్ రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడుకున్నాడని అన్నారు. కేసిఆర్ రైతులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే రైతులను గుండెల మీద తన్నిందని ఆయన అన్నారు. నాటు వేసుకున్న రైతులు వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేసుకోవాల్సింది ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధతతో యూరియా కేంద్రాల ముందు రోడ్లపైన చూలు కట్టే దుస్థితికి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కేసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత హుజురాబాద్ నియోజకవర్గంలో కనీసం తట్టెడు మన్ను కూడా పోయలేదని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ పూర్తి స్థాయిలో కాలేదని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసిలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లోనూ హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాణి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయులు రామారావు, పోరెడ్డి కిషన్ రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రూప్-2లో ఉద్యోగం సాధించిన బుర్ర భువనకు సత్కారం

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్ కూతురు బుర్ర భువన గ్రూప్ 2లో ప్రతిభ చాటి సిద్దిపేట కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ గా నియమితులైనందుకుగాను గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. చిన్న వయసులో మొదటి ప్రయత్నంలోనే మంచి ఉద్యోగం సాధించడం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోప జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణగౌడ్, కోశాధికారి బాలా గౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్, దూలం సంపత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి శ్రీధర్ గౌడ్, మహేష్ గౌడ్, పృథ్వీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపరిండెంట్‌కు స్థానచలనం ఉండదా?

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ జిల్లా డిఐఇఓ కార్యాలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌కు స్థానచలనం ఉండదా? అని జాతీయ బిసి విధ్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిసెట్టి రాజేష్ గౌడ్ ప్రశ్నించారు. ఆయనకు ఒక రూల్.. ఇతరులకు ఒక రూల్ ఉంటుందా అని పేర్కొన్నారు. కార్యాలయంలోనే జూనియర్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్‌గా అన్ని హోదాల్లో పనిచేశారన్నారు. అంత అనుభవంతో ఏ కళాశాలలో ఎంత వసూలు చేయాలన్నది ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. ప్రైవేట కళాశాలలను శాసిస్తాడని పేర్కొన్నారు. ఆయన వసూళ్ల జోరు 'మామూలు' కాదని మండిపడ్డారు. ఉన్నతాధికారులను సైతం మైమరుస్తాడని పేర్కొన్నారు. చాలా కాలం నుంచి ఇదే కార్యాలయంలో పనిచేస్తూ ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు. ప్రైవేట జూరియన్ కళాశాలలకు ముందస్తు అడ్మిషన్ కోసం పెట్టే టెస్టులు, అడ్మిషన్లు తీసుకోవడం వంటి చర్యలు తీసుకోకుండా తప్పుదోవ పట్టిస్తూ ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. ఎవరైనా ఏదైనా ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై ఫిర్యాదు చేస్తే వాటిపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడతాడని తెలిపారు. ఆయన మారకుంటే బిసి విధ్యార్థి సంఘం తరఫున కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళ చేస్తామని హెచ్చరించారు. వెంకటేష్, కిరణ్, ప్రదీప్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని భారతీయ జనతా పార్టీ ధర్మపురి అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం సూచించారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం బిజెపి ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు.జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గంలో బిజెపిని ప్రజలు అగ్రగామిగా నిలిపారని కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి బిజెపి గెలుపు కోసం అందరు కలసి కృషి చేయాలని కార్యకర్తలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి, గండ ప్రసాద రావు, లక్ష్మణ్, భీమ మహేష్, బైరం నారాయణ, రంజిత్ రెడ్డి, ఏలేటి స్వామిరెడ్డి, రాజు, మహేష్ పటేల్, లక్ష్మి కాంతం, శ్రీనివాస్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి స్వర్గీయ రత్నాకర్ రావు



**ప్రజాపక్షం/ధర్మపురి:** దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు తన రాజకీయ జీవితంలో అనుక్షణం పేదలు, రైతుల సంక్షేమానికి తపనపడేవారని, అదే సమయంలో ధర్మపురి పుణ్యక్షేత్ర అభివృద్ధికి తోడ్పాటునందించి చెరగని ముద్ర వేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శనివారం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రత్నాకర్ రావు కుమారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, ధర్మపురి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఈశ్వర్‌తో పాటు పార్టీలకతీతంగా వందలాది మ ంది నాయకులు, కార్యకర్తలు పాల్గొని దివంగత నేత జువ్వాడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, శ్రీకాంత్ రెడ్డి ,సంగి సత్తెమ్మ, అయ్యోరి రాజేష్, సొల్ల భీమయ్య, ఇందారపు రామయ్య, సాయిని శ్రీనివాస్, ఒద్నాల మల్లేశం, మొగిలి శేఖర్ తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సంధర్భంగా మృతుని కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సంధర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇల్లందకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**ప్రజాపక్షం/రామడుగు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపని, ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి అభ్యర్థులదే హవా అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి అధిక ఎంపిటిసి స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని, జడ్పిటిసి స్థానాన్ని సైతం గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చినా కార్యకర్తలు అందరూ పార్టీ ఎదుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, మండల ఎన్నికల ప్రభారి జాడి బాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురెల్ల శ్రీకాంత్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, నాయకులు దుర్శేటి రమేష్, కారుపాకుల అంజిబాబు, కళ్లెం శివ, ఎడవెల్లి లక్ష్మణ్, దయ్యాల రాజు, బండారి శ్రీనివాస్, మాడిశెట్టి జయంత్, మునిగంటి శ్రీనివాస్‌చారి, వేముల రమేష్, మాదం శివ తదితరులున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో శనివారం ముందస్తుగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుగుతుంది. ఈ సంధర్భంగా పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ సరితారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శైలజ రెడ్డి, కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు.. ఫ్లెక్సీలు తొలగింపు

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని గట్టుబూత్కూర్, ఆచంపల్లి, గర్శకుర్తి, రంగారావుపల్లి గ్రామాల్లో శనివారం ఎంపీవో గౌరీ రమేష్ పర్యటించారు. మోడల్ కండక్టులో భాగంగా గ్రామాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ పోస్టర్లు తదితర రాతలు లేకుండా ఉండాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఒక వేళ యజమాని అనుమతి ఉంటే సరైన పత్రాలతో అట్టి పత్రాలను సమర్పించి బ్యానర్లు పెట్టుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎలాంటి సభలు, సమావేశాలు, మీటింగులు నిర్వహించాలనుకుంటే మండల తహసీల్దార్, పోలీస్ స్టేషన్లలో సంప్రదించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లో ఉన్న వసతుల గురించి తెలుసుకున్నారు.

ర్యాంపు, వృద్దులు, వికలాంగుల కోసం వీల్‌చేర్, తాగునీరు, కరెంటు సౌకర్యం తదితర వసతులను అడిగి తెలుసుకున్నారు. మండల పంచాయతీ అధికారి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి గౌరీ రమేష్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పవన్, తిరుపతి, మౌనిక తదితరులున్నారు.

# రాష్ట్రంలో రేవంత్ పాలనలో అధోగతి పాలు



**ప్రజాపక్షం/వీణవంక:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఎగనామం పెట్టి నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ సర్కారు అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం వీణవంకలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా క్యూలో నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలతో 420 మోసపు హామీలు ఇచ్చి అమలు చేయలేదని దుయ్యబట్టారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయలేని ప్రభుత్వమని మండిపడ్డారు. రైతుబంధు , రైతుబీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బోనస్ విషయంలోనూ ఇప్పటి వరకు రైతులకు అందించలేదన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అధోగతి పాలవుతోందని పేర్కొన్నారు. వీణవంకకు సంబంధించిన కలువల ప్రాజెక్టు పూర్తయితే చాలా మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గడిచిన రెండేళ్లలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బిఆర్ఎస్‌కి ఒకే వర్గం ఉందని అది కెసిఆర్ వర్గమని తెలిపారు. కాంగ్రెస్ వైపు ప్రజలు విరక్తి చెందారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం చెబుతారన్నారు. బిఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి లతా, శ్రీనివాస్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలున్నారు.

# మాజీ మంత్రి జువ్వాడి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ అల్లా బాపురెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దివంగత మంత్రి 98వ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బద్దం రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, సోమ నాగార్జున రెడ్డి, మిల్క్ నవీన్, రాజేంధర్‌రెడ్డి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో పాత్రికేయులది కీలకపాత్ర

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ప్రజాస్వామ్యంలో పాత్రికేయులది కీలక పాత్ర అని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వైజర్ కమిటీ సభ్యులు బుర్ర ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుర్ర ఆంజనేయులు గౌడ్ స్వగ్రామం అయిన ఎలిగేడులోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న హనుమాన్ మార్కండేయ ఆలయంలో,రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శనివారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మానిస్తున్న ఆలయ నిర్మాణానికి ఆంజనేయులు గౌడ్ 10 వేల 116 రూపాయల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ వెంగళ దాస్ రాజమౌళికి అందజేశారు. గ్రామంలోని పలువురు నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు ,ఎలిగేడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో అతి పురాతనమైన ఈ ఆలయ పునర్నిర్మాణానికి అభివృద్ధికి కావలసిన నిధుల గురించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తా అని ఆయన అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆయన చిన్నతనంలో ఆడి పాడిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని పాత్రికేయుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా



ఉంటాయన్నారు. మండల కేంద్రంలో ప్రెస్ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కోడూరు కైలాసం కల్వల శంకర్,ముంజంపల్లి కొమురయ్య, చందు,రంగు తిరుపతి గౌడ్,భూకాల సారయ్య ,ముతికెల శ్రీధర్, ప్రశాంత్, సంపత్ ,సందీప్,సతీష్ తాటిపల్లి సతీష్ బాబు పద్మశాలి సంఘం నాయకులు మామిడాల రమేష్ వెంగళ దాస్ రాజమౌళి, కోడూరి శ్రీనివాస్,కుసుమ రమేష్,, వెంగల్ దాస్ శ్రీనివాస్, పోరండ్ల కుమారస్వామి, గ్యాజంగి రాజు, కట్ల ప్రతాప్, గ్రామంలోని నాయకులు మాజీ సర్పంచ్ రాజనర్సయ్య,రంగు శ్రీనివాస్ గౌడు, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్ ,కవ్వంపల్లి కొండయ్య, నారాయణ అర్చకులు బండవరం నవీన్ కుమార్,నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజానికే వెలుగు

ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పాలితం రమ్య యాదవ్ సెంట్రల్ బోర్డ్ టాక్స్ అసిస్టెంట్ గా పనిచేస్తూనే స్టాఫ్ సెక్షన్ కమాండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో ఆల్ఇండియా స్థాయిలో 882వ ర్యాంక్ సాధించి జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన ఘనత సాధించారు.ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన రమ్య యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ తరపున ఘనంగా శాలువాతో సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పాలితం సత్యనారాయణ పద్మ యాదవ్ దంపతులు ఎంతో కష్టపడి తమ కూతురిని చదివించి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టిన రమ్య యాదవ్ గ్రామానికే గర్వకారణమని, యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అలాగే ఆడపిల్లలు చదువులో ముందుకు వస్తే కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం పెరుగుతుందని,



రమ్య యాదవ్ విజయంతో గ్రామంలోని ప్రతి ఆడపిల్లలో పోటీ పరీక్షల పట్ల ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. అమ్మాయిల చదువును ప్రోత్సహించడం ద్వారా సమాజం ముందుకు వెళ్తుందని, ఒక ఆడపిల్ల చదివితే ఒక కుటుంబంతో పాటు సమాజానికి వెలుగునిస్తుంది అనే సందేశాన్ని అందరికీ రమ్య యాదవ్ విజయం గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు.లయన్స్ క్లబ్ సమాజంలో ఆడపిల్లల చదువును ప్రోత్సహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,రమ్య కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం వర్ధంతిని జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : ఈనెల 9న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నిర్వహించే కాన్షీరాం 19 వర్ధంతిని పార్టీ శ్రేణులు, బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఇంఛార్జి వరికిళ్ళ మల్లేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం వర్ధంతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికార ప్రదాత, భారత సామాజిక శాస్త్రవేత్త, బడుగుల ఆశాజ్యోతి, బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. బహుజనులను రాజకీయంగా చైతన్యం చేసి అధికారం వైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారంలోకి తెచ్చి అట్టడుగు వర్గాలకు మేలు చేసిన వ్యక్తి కాన్షీరాం అని కొనియాడారు. భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లుమీవా అనే నినాదంతో మనువాదుల గుండెల్లో వణుకుపుట్టించి



బహుజనుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు కాన్షీరాం అని గుర్తు చేశారు. కాన్షీరాం వర్ధంతి కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజనులందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని నియోజకవర్గ ఇంచార్జీ జనగామ రవికుమార్, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతోనే దిగ్విజయంగా శరన్నవరాత్రుల నిర్వహణ

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : అమ్మవారి దయతోనే దిగ్విజయంగా శరన్న నవరాత్రులను నిర్వహించామని ఆలయ చైర్మన్ వలస నీలయ్య తెలిపారు. శనివారం దుర్గా నవరాత్రుల్లో సందర్భంగా పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో దుర్గామాత మండపం లో లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో భాగంగా అమ్మవారి ప్రథమ బహుమతి గా శ్రీ శివ సాయి రైస్ మిల్ ఓనర్ కి ఎలక్ట్రిక్ స్కూటీ,రెండవ బహుమతి వాషింగ్ మిషన్‌వినయ్ కి,మూడవ బహుమతిగా కోడూరి సతీష్ కి 32 ఇంచెస్ కలర్ టీవీ, వీరు ముగ్గురు లక్కీ డ్రాలో దక్కించుకోగా మున్సిపల్ కమిషనర్ రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి అలంకరించిన చీరలు, నగలును వేలంపాట నిర్వహించారు. తదనంతరం అమ్మవారి ఒడిబియ్యము వండి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య, శంకర్, పేగడ కిషన్, వడ్నాల రమేష్, శ్రీరామల శంకర్, గుండేటి రమేష్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, పెగడ అంజయ్య, ప్రశాంత్, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదవీ బాధ్యతలను స్వీకరించిన పెంచలయ్య

ప్రజాపక్షం/రామగిరి : రామగుండం ఆర్జీ త్రీ అడ్రియాల లాంగ్ వాల్ గని నూతన కాలరీ మేనేజర్ గా హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన ఇద్దరు అధికారులను పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ప్రాజెక్ట్ అభివృద్ధికి వారి అనుభవం ఎంతో,ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్, ఇతర అధికారులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/రామగిరి : ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి .శనివారం బేగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బిటుకు కొమురయ్య గౌడ్ 54 ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ కింద పడిపోయాడు. దీంతో గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు గౌడ సంఘం నాయకులు కోరుచున్నారు.

# యువత మేలుకో గ్రామాన్ని ఏలుకో

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : 14 లక్షల మంది విద్యార్థుల ఆర్తనాదాలు ప్రభుత్వానికి తెలియాలంటే యువత మేలుకొని స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసి గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా ఏలుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఫీజులు బకాయిలు చెల్లించలేక స్కాలర్షిప్లు ఇవ్వలేక ఒకటి కాదు రెండు కాదు 14 లక్షల మంది విద్యార్థుల యొక్క ఆర్తనాదాలు ప్రభుత్వానికి తెలియాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున యువత పాల్గొని పోటీ చేయాలన్నారు. అధికార పార్టీ నాయకులకు సమాధానం చెప్పే విధంగా యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ప్రజాపక్షం/మల్లాపూర్: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ వేడుకలు శనివారంతో ముగియగా సంబరాలు అంబరాన్ని అంటాయి. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలోని మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటాలు, దాండియా ఆటలతో నృత్యాలు చేస్తు బతుకమ్మను నిమజ్జనం చేసి వెళ్లిరా బతుకమ్మ అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఓడేడులో ఒకరికి డెంగ్యూ పాజిటివ్

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్న సుమిత్ర రమేష్ దంపతుల కుమార్తె అయిన రియాన్షిక (రెండు సంవత్సరాల) చిన్నారికి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. ఈనెల 3న కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు బాలిక తల్లిదండ్రులు తెలిపారు. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన వారికి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యానికి డబ్బులు లేకపోగా ప్రైవేట్ ఆస్పత్రి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స పొందుతున్నట్లు చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మండల అధ్యక్షుడు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బైరి రాజమల్లు అనారోగ్యంతో శనివారం మరణించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకోజు అశోక్ చారి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి నివాసానికి వెళ్లి రాజమల్లు భౌతిక ఖాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మండల అధ్యక్షుడు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# దుర్గామాత పూజలో బిజెపి పార్టీ మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : మంథని పట్టణంలో బజరంగ్ దళ్,విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ప్రతిష్టింపచేసిన దుర్గామాతను దొంతులవాడలో ఏర్పాటుచేసిన దుర్గామాతను శనివారం బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆ అమ్మ దయతో అన్ని కష్టాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు బూడిద తిరుపతి,రేపాక శంకర్,బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తో పాటు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : మంథని బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకుడు పొట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో చిట్యాల రాజయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చిట్యాల సమ్మయ్య, పుల్లూరు శ్రీధర్, చిట్యాల సంతోష్, పులిగంటి శేఖర్, పొట్ల రమేష్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.

# బిజెపి మోర్చా అధ్యక్షుల నియామకం

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : మంథని మండలంలోని బిజెపి మోర్చా కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం అందజేశారు. బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎలుక సదానందం,యువ మోర్చా మండల అధ్యక్షులుగా తోటపల్లి లక్ష్మణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా బోసెల్లి మౌనిక, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా రేపాక శంకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కారెంగల రాజశేఖర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా సేనవేన సునీల్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎండి చాంద్ పాషా లను నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల బిజెపి అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. మోర్చా కమిటీల అధ్యక్షులు ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కన్నుల పండుగగా దుర్గాదేవి శోభాయాత్ర

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 2న దసరా పండగ పూర్తి కావడంతో దుర్గాదేవి మంటపాల్లో పూజలందుకున్న అమ్మవారిని దుర్గామాత మాలాధారణ స్వాములు, మంటప కమిటీ సభ్యులు, భక్తులు, యువకుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి రథం ముందు యువతీ యువకు లు కోలాటమాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ర్యాలీ కొనసాగించారు.ఈ శోభాయాత్ర శనివారం మద్యాహ్నం వరకు కొనసాగింది. అనంతరం గ్రామ చెరువులో అ మ్మవారిని నిమజ్జనం చేశారు. లడ్డూ వేలంపాట నిర్వహించగా చాకలి రుక్కవ్వ అనే భక్తురాలు 51 వేల రూపాయలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు అమ్మ



వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డూ ప్రసాదాన్ని చాకలి రుక్కవ్వ కుటుంబీకులకు అందజేశారు.

# బాసరలో ముధోల్ మున్నూరు కావుల భారీ సమావేశం

**ప్రజాపక్షం/బాసర :** నిర్మల్ జిల్లా లోని పవిత్ర పుణ్య క్షేత్రం బాసరలో ఉన్న ఆర్యవైశ్య సత్రం వేదికగా ముధోల్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కావు సంఘం సభ్యుల ప్రత్యేక సమావేశం అత్యంత ఘనంగా జరిగింది.సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేష ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముధోల్ నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 1000 మందికి పైగా మున్నూరు కావు సంఘం సభ్యులు,నాయకులు,మహిళలు హాజరయ్యారు.సంఘ భవన నిర్మాణానికి స్థల పరిశీలన సమావేశంలో మున్నూరు కాపుల ఐక్యత,సామాజిక అభివృద్ధి,సభ్యుల సంక్షేమంపై కీలక చర్చ జరిగింది.సంఘ బలోపేతం కోసం ఒక ప్రత్యేక భవనాన్ని నిర్మించాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రోళ్ల రమేష్ మాట్లాడుతూ,మున్నూరు కాపు సంఘం కోసం స్థలాన్ని ఇప్పటికే పరిశీలించడం జరిగింది.అతి త్వరలోనే స్థలాన్ని ఖరారు చేసి,అన్ని వసతులతో కూడిన సంఘ భవన ఏర్పాటుకు తొలి అడుగు పడుతుంది.ఈ భవన నిర్మా



ణానికి మా వంతు పూర్తి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ సంఘ భవనం ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలోని మున్నూరు కాపు కుటుంబాలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, విద్యార్థులకు,నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఒక వేదిక ఏర్పడుతుందని నాయకులు తెలిపారు. మున్నూరు కాపులంతా ఆర్థికంగా,రాజకీయంగా



మరింత శక్తి మంతం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సంఘ భవన ఏర్పాటు దిశగా తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని సమావేశానికి వచ్చిన సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో గ్రామ,మండల స్థాయిలో కూడా సంఘ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తీర్మానించారు.

## వ్యక్తి ఆకస్మిక మృతి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని గోవింద్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న గుర్రపు లక్ష్మణ్ (45) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి అన్నం తిని పడుకున్న కొద్దిసేపటికి నాకు చాతిలో నొప్పి వస్తుందని చెప్పి పడిపోయాడని దీంతో కు టుంబ సభ్యులు హాస్పిటల్‌కు తీసుకెళ్తామని చూస్తుండే లోపే ప్రాణాలు పోయాయని కు టుంబ సభ్యులు, కాలని వాసులు తెలిపారు. మృతునికి భార్య తిమ్మవ్వ, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

## ఘనంగా దుర్గామాత, భతుకమ్మ శోభాయాత్ర

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో దసరా, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాతలు, బతుకమ్మల శోభాయాత్రను ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. 11రోజుల పాటు వివిధ రూపాలలో దర్శనమిచ్చిన దుర్గామాతకు మండల ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాలలోని వీధులలో అమ్మవారిని ఉరేగింపుగా తీసుకెళ్లారు. మోర్తాడ్ గ్రామంలో దుర్గామాతతో పాటు బతుకమ్మలను వీధులగుండా ఉరేగింపు తీసి గ్రామంలోని ముసలమ్మ చెరువులో నిమజ్జనం చేశారు.

# ఉత్పత్తితో పాటు భద్రత ముఖ్యం : జిఎం రాధాకృష్ణ

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి సంస్థ కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఉత్పత్తి సాధనలో కార్మికులు భద్రత నియమాలు పాటించాలని ఏరియా జిఎం ఎస్. రాధాకృష్ణ అన్నారు. శనివారం కెకె ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను మందమర్రి ఏరియా జిఎం. ఎస్. రాధాకృష్ణ సత్కారం చేశారు. డిపార్టుమెంటల్ యంత్రాలతో ఓబి (ఓవర్ బర్డెన్), బొగ్గు ఉత్పత్తి పనులను సమర్థవంతంగా నిర్వహించిన ఉద్యోగుల కృషిని గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుతోపాటు భద్రతకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యోగుల నిబద్ధత వల్లే లక్ష్యాలను సాధించగలుగుతున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, సమిష్టి కృషితో సింగరేణిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఉత్పత్తి, మెయింటెనెన్స్ విభాగాల సిబ్బందిని ఈ కార్యక్రమంలో



గౌరవించారు. తమ కృషికి గుర్తింపు లభించడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, సిఎంఓఎఐ మందమర్రి ప్రెసిడెంట్ రమేష్, ఎఐటియుసి పిట్ సెక్రటరీ ఎం. కుమారస్వామి, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్

**ప్రజాపక్షం / దండేపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి సూచించారు. దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామంలో శనివారం నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను వంచించిందని, ఎన్నికల హామీలను విస్మరించిందని, రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు



చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బందెల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్, జిల్లా నాయకుడు గాజుల ముఖేష్ గౌడ్, మండల నాయకులు గోపతి రాజయ్య, గుండా ప్రభాకర్, ఎంబడి సురేందర్, కొండ నరేష్ తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజురలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని మున్నూరు కాపు సంఘం,గంగపుత్ర సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు.తీరోక్క పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి సాయంత్రం వేళలో రామ రామ ఉయ్యాలో రామ రామ ఉయ్యాలో..శ్రీరామ ఉయ్యాలో ఒక్కెసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు.ఉదయాన్నే లేచి మహిళలు స్నానాలు ఆచరించి తంగేడు,గునుగు,బంతి కట్ల చామంతి తదితర పూలతో కమ్మలను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలతో ఆటలతో మహిళలు నృత్యాలు చేశారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మండల పాత్రికేయుడు రాహుల్ తండ్రి అయిన రాంజీ ఇటీవల మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎల్లవేళలా తాము అండగా ఉంటామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మండల అధ్యక్షుడు కోరి పోతన్న,మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్,నాయకులు తాటివార్ రమేష్,వరగంటి జీవన్,ధర్మపురి శ్రీనివాస్,నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ చింతలమానేపల్లి :** చితలమానెపల్లి మండలం డబ్బా గ్రామంలోని జై భీమ్ యూత్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకున్నారు. సంస్థకు చెందిన 106 మంది సభ్యులకుగాను 60 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జుమిడి సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా జుమిడి ప్రేం కూమార్, ప్రధాన కార్యదర్శిగా జుమిడి నవీణ్ కుమార్, కోశాధికారిగా దుర్గం అనిల్, సలహాదారుడిగా దుర్గం విజయ్ కుమార్ పెద్ద, సంయుక్త కార్యదర్శిగా దుర్గం శేఖర్ (తరుణ్), రికార్డ్ అసిస్టెంట్‌గా రాంటెంకి దినేష్, ప్రచార కార్యదర్శిగా దుర్గం కాశినాథ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో గొప్ప అవకాశం కల్పించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సమాజ అభివృద్ధి కోసం పాటుపడి, జై భీమ్ యూత్‌ను అత్యున్నత స్థానంలో నిలబెడతామని ప్రతిజ్ఞ చేశారు. ఎన్నికల అధికారులుగా డోంగ్రె సంతోష్, రాంటెంకి ఆనంద్ రావ్, తాళ్ళపెల్లి ఆనంద్ వ్యవహరించారు



# ముగిసిన నవరాత్రి ఉత్సవాలు... ఘనంగా నిమజ్జనోత్సవం

## ఆకర్షణగా నిలిచిన పేరిణి నృత్యం

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. పది రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలతో విశేష పూజలు, కుంకుమార్చనలు, యజ్ఞ హోమాలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారిని కొలిచారు. పది రోజుల అనంతరం దసరా తరువాత శనివారం దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన రథాలలో ఆయా గ్రామాలలో శోభాయాత్ర నిర్వహించి దుర్గామాత నిర్వహక కమిటీలు నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, మంగళ్పాహాడ్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాలలో శనివారం దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. డీజె పాటలతో యువకులు, యువతులు, చిన్నారులు, మహిళలు నృత్యాలు చేస్తూ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా



ఉండగా ధనిత్ డాన్స్ అకాడమీ నిర్వహకులు, పేరిణి సతీష్ ఆధ్వర్యంలో నృత్య కళాకారులు జాన్కంపేట్ గ్రామానికి చెందిన నీల యశశ్రీ లక్ష్మి వైష్ణవి, లక్ష్మి, హర్షిత ల పేరిణి నాట్య ప్రదర్శన భక్తులను, గ్రామస్తులను ఎంతగానో ఆకర్షించింది. యువతులు నిర్వహించిన పేరిణి నృత్యం నిమజ్జనోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నృత్య కళాకారులను వందేమాతరం యూత్ సభ్యులు అభినందించి వారిని సన్మానించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ప్రారంభమైన దుర్గామాత శోభాయాత్ర అర్ధరాత్రి వరకు కొనసాగింది. అనంతరం జాన్కంపేట్ గ్రామ



శివారులోని అశోక్ సాగర్ చెరువులో అమ్మ వారిని నిమజ్జనం చేశారు.

### నిమజ్జనోత్సవంలో అపశృతి...

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో కొనసాగుతున్న నిమజ్జనోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. గ్రామంలోని గాంధీ చౌరస్తాలో టపాకాయలు పేలుస్తుండగా నిప్పు రవ్వలు జనరేటర్పై పడి మంటలు లేచాయి. యువకులు అప్రమత్తమై నీళ్లు చల్లి మంటలను ఆర్పివేశారు.

# హెల్ప్ టు ఆదర్స్ ఆధ్వర్యంలో నిత్యావసరాల సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** అమెరికాకు చెందిన శ్రీలత కోరాడ స్థాపించిన హెల్ప్ టు ఆదర్స్ ఆధ్వర్యంలో మామిడిపల్లిఆర్మూర్ లోని తపస్వీ స్వచ్ఛంద సేవ సంస్థ చిల్డ్రన్ హోమ్లో శ్రీలత సమకూర్చిన సుమారు 25 వేల నిత్యావసర సరుకులను ఇండియా ప్రతినిధులు జీలకర్ర లావణ్య తపస్వీ సంరక్షకులు శ్రీనివాస్, కవితలకు అందజేశారు. లావణ్య మాట్లాడుతూ పిల్లల కోసం హెచ్2ఓ వ్యవస్థాపకురాలు కోరాడ శ్రీలత, మామిడిపల్లి తపస్వీ స్వచ్ఛంద సేవ సంస్థకు నిత్యం వివిధ రకాల సాయంతో పాటు వారికి తెలిసిన స్నేహితుల, బంధువుల పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భంగా కూడా భోజన సదుపాయం అందిస్తున్నందున వారికి కృతజ్ఞతలు తెలిపారు. విజయానంద్, గుండు నరేష్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్ ఎక్కడ..?

## గిరిజన మండల ఇన్చార్జి అధ్యక్షుడు బొమ్మిడి మల్లేష్

**ప్రజాపక్షం/ముత్తారం** : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్ ఎక్కడ అన్న చందంగా మారింది..? సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ లేకపోయినప్పటికీ, కనీసం వార్డు సభ్యులుగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేద్దాం అనుకున్న వారికి నిరాశే ఎదురయిందని ముత్తారం మండలం ఆదివాసి సంఘం మండల ఇన్చార్జి బొమ్మిడి మల్లేష్ అన్నారు. శనివారం ఓడేడ్ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు 15 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం రెండు గ్రామాల్లో రెండు వార్డులకే ఎస్టీలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించడంపై ఆదివాసి గిరిజన కులస్తులు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా 15 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిదో వార్డు కి ఎస్టీలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించగా పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పదో వార్డు కి ఎస్టిలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ మాత్రమే కల్పించారన్నారు.అయితే ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ఓడేడు, ముత్తారం గ్రామాల్లో ఎక్కువ శాతం ఎస్టీ జనాభా ఉన్నప్పటికీ కనీసం వార్డు సభ్యులుగా కూడా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించకపోవడంతో గిరిజన కులస్తులు ఆందోళన చెందుతున్నారని,అధికారులు ఇప్పటికైనా రిజర్వేషన్లు సవరించాలంటూ బొమ్మిడి మల్లేష్ తోపాటు గిరిజన కులస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# ఎమ్మెల్యేకు పరామర్శ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పరామర్శించారు. సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నగరంలోని బైపాస్ రోడ్డులోని ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారనాలను అడిగి తెలుసుకున్నారు. రేకులపల్లి లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట రూరల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ

**ప్రజాపక్షం / నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ మం డల అధ్యక్షులు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. నర్సంపేట మండంలోని చిన్న గురిజాల గ్రామంలో శనివవారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ సమావేశం గ్రామ అధ్యక్షుడు నాగిషెట్టి కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, అధికారం లోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మండల ఎన్నికల కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను భాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి, మోటురీ రవి, బండారి రమేష్, భూక్యా వీరన్న, గురిజాల గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం, మాజీ ఎంపిటీసీ గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచ్ గడ్డం రాజు, మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, పుప్పాల బిమయ్య, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్, పోతు శంకర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్, బొల్లం భక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు, మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్ట అఖిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్, గ్రామ పార్టి కన్వీనర్ చిప్ప ప్రశాంత్, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ కొమ్ము రవి, మినుముల దేవేందర్, దూడల ప్రకాశ్, చిప్ప రాజు, యశోద నరసింగం, పిండి శ్రీను, బుర ప్రశాంత్, మినూముల బిక్షపతి, మినుమూల పాపయ్య, మినుముల రాజయ్య, దరాబోయిన రవి, చిప్ప లింగయ్య, పుట్ట మధు, సమ్మెట రవి, సంద యాదగిరి,



సంద సాంబయ్య, మినుముల అశోక్, మినుముల అభిరామ్, వెంగలదాసు సదయ్య, తడెం ఐలయ్య, పుట్ట చిన్న బిక్షపతి, మినుముల లచ్చన్న, వెంగళదాసు రాజు, పోషాల మల్లయ్య, పోశాల తిరుమలేశ్, రాయరాకుల కొమురయ్య, బూర యాదగిరి, గడ్డం బాబు, గుళ్లపెల్లి శ్రీరాం మూర్తి, గుళ్ళపెల్లి రవి, గుల్లపెల్లి కుమార్, గుళ్లపెల్లి రమేష్, కంది మల్లయ్య, మెరుగు ఎల్లయ్య తదితులున్నారు.

# మళ్లీ తిరిగి రావమ్మా దుర్గమ్మ

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె గ్రామంలో శుక్రవారం దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. మహానవరాత్రోత్సవాలు విజయవంతంగా ముగియగా, చివరిరోజు అంత భక్తుల సందడితో కిక్కిరిసింది. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం శోభాయాత్రను వైభవంగా ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగగా, డప్పులు, భజన బృందాల నినాదాలు, తాళాలు, ధ్వనులతో వాతావరణం మార్మోగింది. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో కలశాలు మోసుకుంటూ పాల్గొనగా చిన్నారులు దేవి వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. భక్తులు 'జై దుర్గామాత' నినాదాలు చేస్తూ అమ్మవారిని ఉత్సాహంగా ఊరంతా ఊరేగించారు. చివరగా దుర్గాదేవి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. మళ్లీ తిరిగి రావమ్మా అంటూ భక్తులు పూజలు చేశారు. ఈ శోభాయాత్రలో గ్రామపెద్దలు, మహిళలు యువతి యువకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో ముత్యాలమ్మ ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యకర్తల సమావేశం జరిగింది. ఏ అభ్యర్తిని ఎంపిక చేసిన అందరు బాధ్యతాయుతం గెలుపునకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కలిసి కట్టుగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అన్నారు.

# వైభవోపేతంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు వైభవోపేతంగా పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ముత్యాలమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి ని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గాదగొని సాంబయ్య గౌడ్, నాతి సధానందం గౌ డ్, గిరగాని కిరణ్ గౌడ్, తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, కొయ్యడి కొమురయ్య గౌడ్, గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, సోల్తి సారయ్య గౌడ్ , ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళ పెళ్ళి చంద్రమౌళి గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు గౌడ్, గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, పుల్లూరి స్వామి గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్, వీరయ్య గౌడ్, వేముల రవి గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, బుర్ర వేణు గౌడ్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి నిమజ్జనం ... అన్నదాన సత్రం



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శనివారం దుర్గాదేవి ఒడి బియ్యంతో అన్నదాన సత్రంను గ్రామాభివృద్ది కమిటి ఏర్పాటు చేసింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు దుర్గాదేవిని డిజె చప్పుళ్ళ మధ్య ఊరేగింపు తీశారు. దేవిని అభిషేకం జరిపి బాసర వద్ద ఉన్న గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు నిలదీయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వారిని నిలదీయాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం ఖానాపురం సెంటర్‌లోని కిరాణం షాపు యజమాని కుడికాల సాంబయ్యకు బాకీ కార్డును అంద జేస్తూ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ సొమ్మును ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి వెంకట నర్సయ్య, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల ఎన్నికల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుగులోతు రామస్వామి నాయక్‌లు మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి తన మ్యానిఫెస్టోలో పెట్టి రెండు సంవత్సరాల రెండు నెలలు గడిచిన ఇప్పటి వరకు సంపూర్ణంగా ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడిందని, హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో సరైన గుణపాఠం మాట్లాడుతూ అన్నారు. మండల వ్యాప్తంగా రెండు రోజుల పాటు బాకీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డు ఓటు కోసం ఇంటికి వచ్చే నాయకున్ని నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ మోసం ఎండగట్టి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పార్టీ శ్రేణులను కోరారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని, రైతు భరోసాను ఎగ్గొట్టినట్లు తెలిపారు. వరికి బోనస్ ఇవ్వలేదని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు, మహిళలు, చిన్న పిల్లు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూలైన్‌లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను అమలు చేయని హామీలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేయాలన్నారు. ఖానాపురం బస్టాండ్ కూడల్లో బాకీ కార్డులను పట్టుకొని కాంగ్రెస్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామసాయం ఉమా ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బాలు నాయక్, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, మాజీ సర్పంచ్ బాదావత్ బాలకిషన్, భూక్య పద్మ వెంకన్న, మాజీ ఎంపిటిసి మౌలానా, టిఆర్ఎస్ ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు వల్లపు శ్రీనివాస్, యాపచెట్టు తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రెడ్డి నాయక్, తరాల శ్రీనివాస్, తరాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత వద్ద పూజాలు నిర్వహిస్తున్న గౌడ కులస్తులు

### వైభవోపేతంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు వైభవోపేతంగా పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రా వద్ద , పట్టణంలో ఉన్న శివాంజనేయ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయం, గడి మైసమ్మ, సాయిబాబా లో పూజలు నిర్వహించారు. అనంతరం పాకాల రోడ్డులో ఉన్న కనకదుర్గ లో బోనాలతో గౌడులు తరలి వెళ్లి మొక్కులు చెల్లించారు. బోనంతో పోచమ్మ తల్లి ఆలయాంలో, ముత్యాలమ్మ తల్లి, పెద్దమ్మ తల్లిని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గాదగొని సాంబయ్య గౌడ్, నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ట గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, కొయ్యడి కొమురయ్య గౌడ్, గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, సోల్తి సారయ్య గౌడ్ , ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళ పెళ్ళి చంద్రమౌళి గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, పుల్లూరి స్వామి గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్, వీరయ్య గౌడ్, వేముల రవి గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డులతో బహిర్గతం చేస్తాం

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి



**ప్రజాపక్షం/నల్లబెల్లి:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరితంగా ఇచ్చిన హామీలను బాకీ కార్డులతో ప్రజలకు బహిర్గతం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బానోత్ సారంగపాణి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ మోసం వెలుగులోకి తేవడం మా బాధ్యత అన్నారు. పార్టీ మండల, గ్రామ స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు తక్షణమే ఈ బాకీ కార్డులను గ్రామాల వారీగా ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంతో ప్రజలకు కాంగ్రెస్ హామీల అసత్యాన్ని బహిర్గతం చేయడంతో పాటు, బిఆర్ఎస్ శ్రేణులను రాబోయే ఎన్నికలకు సన్నద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల ముందు పెద్దయెత్తున ప్రచారం చేసిన హామీలు ఇప్పటి వరకు అమలు కాకపోవడంపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని వాడుకొని ఎన్నికలలో గెలవడం, ఆ తర్వాత ఆ హామీలను విస్మరించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. బిఆర్ఎస్ చేపట్టిన ఈ బాకీ కార్డుల కార్యక్రమం గ్రామ స్థాయిలో రాజకీయ చైతన్యాన్ని పెంచి ప్రజలకు నిజాలను తెలియజేయడమే లక్ష్యంగా కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, పోగుల చిరంజీవి, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీష్ శివాజీ, మాజీ సర్పంచ్‌లు నానపోయిన రాజారాం యాదవ్, మామిళ్ల మోహన్ రెడ్డి, లావుడ్యా తిరుపతి, గన్నబోయిన చేరాలు, గుండాల కుమారస్వామి, ఊరటి అమరేందర్, మాజీ ఎంపిటిసి నూటెంకి సూరయ్య, నాగేల్లి పోడేటి ప్రకాశం, గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, మురాల ప్రతాపరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ దేవా, మామిళ్లపల్లి రాజు, నాగేల్లి శ్రీనివాస్, నాగెల్లి ప్రకాష్, గుమ్మడి వేణు, వైనాల మధు, పరికి నవీన్, మేడిపల్లి రాజు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

**ప్రజాపక్షం / నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.
నర్సంపేట మండంలోని చిన్న గురిజాల గ్రామంలో శనివారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ సమావేశం గ్రామ అధ్యక్షుడు నాగిషెట్టి కొమురయ్య అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, అధికారం లోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మెసం చేస్తుందని విమర్శించారు. ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మండల ఎన్నికల కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను భాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి, మోటురీ రవి, బండారి రమేష్, భూక్యా వీరన్న, గురిజాల గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం, మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచ్ గడ్డం రాజు, మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, పుప్పాల బిమయ్య, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్, పోతు శంకర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్, బొల్లం భక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు, మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్ట అఖిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎర్ల రవీందర్, గ్రామ పార్టి కన్వీనర్ చిప్ప ప్రశాంత్, మాజీ ఎస్ ఎంసి చైర్మన్ కొమ్ము రవి, మినుముల దేవేందర్, దూడల ప్రకాశ్, చిప్ప రాజు, యశోద నరసింగం, పిండి శ్రీను, బుర ప్రశాంత్, మినూముల బిక్షపతి, మినుమూల పాపయ్య, మినుముల రాజయ్య, దరాబోయిన రవి, చిప్ప లింగయ్య, పుట్ట మధు, సమ్మెట రవి, సంద యాదగిరి, సంద సాంబయ్య, తడెం ఐలయ్య, పుట్ట చిన్న బిక్షపతి, మినుముల లచ్చన్న, వెంగళదాసు రాజు, పోషాల మల్లయ్య, పోశాల తిరుమలేశ్, రాయరాకుల కొమురయ్య, బూర యాదగిరి, గడ్డం బాబు, గుళ్లపెల్లి శ్రీరాం మూర్తి, గుళ్ళపెల్లి రవి, గుల్లపెల్లి కుమార్, గుళ్లపెల్లి రమేష్, కంది మల్లయ్య, మెరుగు ఎల్లయ్య తదితులున్నారు.

## ఎన్నికల కోడ్ అమలుతో అప్రమత్తంగా పంచాయతీ సిబ్బంది

**ప్రజా పక్షం/నెక్కొండ:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులంతా అప్రమత్తమయ్యారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కడా రాజకీయ పార్టీల బ్యానర్లు, వాల్ రైటింగ్ కనిపించరాదు. శనివారం నెక్కొండలో గ్రామపంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది పలు గోడలపై వాల్ రైటింగ్స్‌ను చెరిపేస్తూ వాటిపై సున్నం వేశారు. అలాగే ఫ్లెక్సీలను తొలగించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే ప్రతీ ఒక్కరూ సహకరించాలని సీఐ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం ఆత్మకూరులోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని పలువురు రౌడీ షీటర్లతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండాలన్నారు. ఎవరైనా చట్ట వ్యరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నలుగురు రౌడీ షీటర్లు, ఎస్సై తిరుపతిరెడ్డి, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత

### హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్:** హనుమకొండ గుడిబండల్ కి చెందిన హరికిషన్ ఈ సంవత్సరం జూన్ నెలలో ములుగు క్రాస్ రోడ్ లో తన లక్ష రూపాయల విలువ గల ఐ ఫోన్ 16 ప్రో మొబైల్ ని పోగొట్టుకున్నాడు. సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా శనివారం అట్టి మొబైల్ ని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఐటి కోర్ టీం రఘుపతి ట్రేస్ చేసి అతనికి అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ని పోగొట్టుకున్నట్లయితే సి ఈఐఅర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## హైస్కూల్ విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** అక్టోబర్ 2 నుండి 8 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ అటవీ శాఖ నర్సంపేట రేంజ్ , లీడ్ ఫౌండేషన్ సంయుక్తంగా హైస్కూల్ విద్యార్థులకు వన్యప్రాణులను కాపాడుదాం ప్రకృతిని పరిరక్షించుదాం! ( సేవ్ వైల్డ్ లైఫ్ సేవ్ నేచర్) అనే అంశంపై వ్యాస రచన పోటీలు అందమైన అటవీ దృశ్యం (ఏ బ్యూటిఫుల్ ఫారెస్ట్ సీన్) అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు నర్సంపేట ఎఫ్ఆర్ఓ రవికిరణ్ , లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ తెలిపారు . ఈ పోటీల్లో పాల్గొనదలిచిన విద్యార్థులు 7981068048 నంబర్ కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు. ఈనెల 6వ తేదిన సోమవారం ఉదయం పాకాలలో నిర్వహించే కార్యక్రమంలో భాగస్వామ్యులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్, విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడుతాయని వారు తెలిపారు. వన్యప్రాణుల పరరక్షణపై అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని వారు కోరారు.

## నూతన వధువును ఆశీర్వదించిన కుంజా సూర్య

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మండలం భూపాల్‌నగర్ గ్రామానికి చెందిన మోరే అశోక్ రమ దంపతుల కుమార్తె అర్చన వివాహానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పందికుంట మాజీ సర్పంచ్ సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ములుగు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ ములుగు మండలాధ్యక్షులు కుక్కల నాగరాజు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు, యూత్ కాంగ్రెస్ ములుగు మండల ఉపాధ్యక్షులు నాంపల్లి సుమన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, కన్నెబోయిన తిరుపతి, పాడుగుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.